జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజల కోసం
కామారెడ్డి
మంగళవారం 28 జనవరి 2025 www.prajajyothinews.com పేజీలు :04

## ఎల్లారెడ్డి ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిని
# కేంద్ర తనిఖీ బృందం సందర్శన



## పంచాయతీ ఎన్నికల కోసం సామాగ్రి..
# సిద్ధం చేయాలి
## - జిల్లా కలెక్టర్ ఆదేశం



**రాజంపేట (కామారెడ్డి) జనవరి 27 (ప్రజా జ్యోతి)**
రానున్న పంచాయతీ ఎన్నికల కోసం అవసరమైన అన్ని సామాగ్రిని భద్రంగా ఉంచాలని, మండలాల వారీగా సరఫరా చేసేందుకు సిద్ధం కావాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా ఎస్పీ కార్యాలయం సమీపంలోని గోదాములో కలెక్టర్ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో ఉపయోగించే సామాగ్రిని, బ్యాలెట్ బాక్స్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ద్వారా సరఫరా చేసిన కవర్లు, వివిధ రకాల ఫారాలు, బ్యాలెట్ బాక్స్‌లు తదితర సామాగ్రిని భద్రంగా ఉంచాలి. మండలాల వారీగా సరఫరా చేయడానికి ముందస్తు ఏర్పాట్లు చేయాలి" అని అన్నారు. అదనంగా, బ్యాలెట్ బాక్స్‌లకు పెయింటింగ్ వేయడం, అవసరమైతే మరమ్మతులు చేయడం కీలకం అని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పరిశీలనలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, పంచాయతీ ఉద్యోగులు పాల్గొన్నారు.



## అరణ్య అర్బన్ పార్క్ పనులను
# శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**నాగిరెడ్డిపేట్ (ఎల్లారెడ్డి) జనవరి 26(ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డి మండల పరిధిలోని లింగారెడ్డిపేట గ్రామ శివారులో అరణ్య అర్బన్ ఫారెస్ట్ పార్క్ ను ఆదివారం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ ఆలోచనలకు అనుగుణంగా , పట్టణాలకు దగ్గర్లో ఉండే రిజర్వ్



## ప్రజావాణి పెండింగ్ అర్జీల పరిష్కారానికి
# చర్యలు తీసుకోండి




**రాజంపేట (కామారెడ్డి) జనవరి 27 (ప్రజా జ్యోతి)**
కామారెడ్డిలో సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, వివిధ శాఖల్లో పెండింగులో ఉన్న ప్రజావాణి దరఖాస్తులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణి అంశాలపై వివరాలు: ఇప్పటి వరకు 19,501 అర్జీలు అందగా, 18,838 అర్జీలను పరిష్కరించగా, ఇంకా 663 అర్జీలు పెండింగులో

# చెరుకు రైతుల బెల్లం తయారీకి విస్తృత ఆదరణ



**రాజంపేట (బిక్కనూర్) జనవరి 27 (ప్రజా జ్యోతి)** బిక్కనూర్ ప్రాంతంలో చెరుకు రైతులు బెల్లం తయారీని పునరుద్ధరించారు. గతంలో నల్ల బెల్లం ఉత్పత్తి మరియు విక్రయాలపై ప్రభుత్వం ఆంక్షలు విధించడం వల్ల ఈ వృత్తి దెబ్బతిన్నప్పటికీ, ప్రస్తుతం మార్కెట్లో మంచి బెల్లం కొరతను చూసి స్థానిక రైతులు తమ స్వంత బావుల వద్ద ప్రకృతి సహజ పద్ధతుల్లో బెల్లం తయారీకి శ్రీకారం చుట్టారు. ఈ బెల్లం స్వచ్ఛమైనది మరియు రసపదార్థాలతో నిండినదిగా ఉండటంతో ప్రజలు దీన్ని పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు. రైతుల ఈ కొత్త ప్రయత్నం వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడమే కాకుండా, ప్రజల అవసరాలను తీర్చడంలో దోహదపడుతోంది. చెరుకు రైతులు మాట్లాడుతూ, మేము తయారుచేస్తున్న బెల్లం పూర్తి సహజమైన పద్ధతిలో తయారవుతుంది. ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. మార్కెట్లో బెల్లం కొరతను తీర్చడానికి ఇది మంచి పరిష్కారమని భావిస్తున్నాం, అని తెలిపారు.

# రాజంపేటలో ప్రజావాణి: సమస్యల పరిష్కారానికి చర్చలు



**రాజంపేట జనవరి 27 (ప్రజా జ్యోతి)**రాజంపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడింది. కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి అంశాలపై చర్చించడమైంది. కార్యక్రమానికి తహసిల్దార్ అనిల్ కుమార్ అధ్యక్షత వహించగా, ఎంపీడీవో రఘురాం, ఎం.ఏ.ఓ. శృతి, ఎం.ఈ.ఓ. పూర్ణచందర్, వెటర్నరీ సర్జన్ అనిల్ రెడ్డి, సెల్ఫ్ ఏపీఎం సాయిలు, ఎక్సైజ్ పిసి శరత్ కుమార్, తదితర సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు. ప్రజా సమస్యల వినతి... కార్యక్రమంలో పలువురు ప్రజలు తమ సమస్యలను విన్నవించుకున్నారు. అధికారుల పర్యవేక్షణలో ఆయా సమస్యలపై వివరణ ఇచ్చి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారం ప్రధాన లక్ష్యం పల్లె నుంచి పట్టణానికి వివిధ సమస్యలతో హాజరైన ప్రజలకు ఈ కార్యక్రమం ద్వారా తక్షణ పరిష్కారం లభించిందని అధికారులు తెలిపారు. ప్రజల సమస్యలను తక్షణమే న????ించడానికి ప్రభుత్వము కట్టుబడి ఉందని సంబంధిత అధికారులు పేర్కొన్నారు.

# పిల్లలలో పోషక లోపం నివారించడంపై ఐకేపీ శిక్షణ



**రాజంపేట జనవరి 27 (ప్రజా జ్యోతి)**రాజంపేట మండలంలో ఐదు సంవత్సరాల లోపు పిల్లలలో పోషక లోపం లేకుండా చూడటం ప్రతి ఒక్కరి బాధ్యతగా ఐకేపీ డీపీఎం రమేష్ బాబు పేర్కొన్నారు. సోమవారం ఐకేపీ కార్యాలయంలో గ్రామ సంఘ సభ్యులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ, పోషక లోపం వల్ల పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలలో తీవ్ర ఆటంకాలు ఏర్పడతాయి. దీన్ని నివారించేందుకు తల్లిదండ్రులకు ఈ సమస్యలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది అని అన్నారు. శిక్షణలో ముఖ్యాంశాలు: పోషకాహారం సదుపాయం వివరాలు తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు గ్రామ సంఘ సభ్యుల పాత్ర ఈ కార్యక్రమంలో ఏపీఎం సాయిలు, సీసీలు శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యెల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అరుదైన ఆపరేషన్

## -మహిళ కడుపులో కంతి (6.75 కిలోలు) తొలగించిన వైద్యులు





**రాజంపేట (యెల్లారెడ్డి) జనవరి 27 (ప్రజా జ్యోతి)**

యెల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో సోమవారం అరుదైన, విజయవంతమైన శస్త్ర చికిత్స జరిగింది. గుంకుల్ గ్రామానికి చెందిన శ్రీమతి అబేదా బేగం (శబ్బీర్ సతీమణి), గత ఆరు నెలలుగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతూ, పలు స్థానిక వైద్యులను సంప్రదించినా సమస్యకు పరిష్కారం దొరకలేదు. ఆపరేషన్ కారణంగా ప్రాణాపాయం తప్పింది2025 జనవరి 25న ఆమె వైద్యుల సిఫారసుపై యెల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు చేరుకున్నారు. వైద్యులు ఆమెకు అబ్డొమినల్ స్కానింగ్ మరియు సీటీ స్కాన్ నిర్వహించి, కడుపులో 6.75 కిలోల బరువు ఉన్న అండాశయ ట్యూమర్ ఉన్నట్లు గుర్తించారు. ఈ పరిస్థితి తక్షణమే శస్త్రచికిత్స అవసరమని డాక్టర్లు తేల్చిచెప్పారు. ఆపరేషన్ విజయవంతం చేసిన వైద్య బృందంసోమవారం ఉదయం నిపుణులైన వైద్య బృందం ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. ఈ ఆపరేషన్‌లో డాక్టర్ రవీంద్ర మోహన్ (శస్త్రచికిత్స నిపుణుడు), డాక్టర్ సిద్ధిరాములు, డాక్టర్ మక్బూల్ (మోరిగింపు నిపుణులు), ఆసుపత్రి సిబ్బంది కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం రోగిణి ఆరోగ్యం నిలకడగా ఉందని, త్వరలోనే పూర్తిగా కోలుకుంటారని వైద్యులు తెలి పారు. జాగ్రత్తలు మరియు సూచనలుతీవ్ర శరీర నొప్పులు లేదా అనారోగ్య సమస్యలు ఎదు ర్కొంటున్న వారు వెంటనే వైద్యులను సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించు కోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. చిన్న లక్షణాలను నిర్లక్ష్యం చేయడం వలన ఇలాంటి సమస్యలు ప్రాణాంతకమయ్యే ప్రమా దం ఉంద ని వారు హెచ్చ రిం చారు. వైద్య సేవల ప్రాధాన్యతవైద్యుల నైపుణ్యం, ఆసుపత్రి సదుపాయాలు మిళితమై ఈ ఆపరేషన్ విజయ˘ంవం తమవడం యెల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రాం త ప్రజల నమ్మకానికి కేంద్రంగా నిలిపింది. ప్రజలు తమ ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని, చిన్న సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని వైద్యులు సూచిస్తున్నారు.



# జంగంపల్లిలో బాలికల ఆరోగ్యానికి ప్రత్యేక శిబిరం



**రాజంపేట (బిక్కనూర్) జనవరి 27 (ప్రజా జ్యోతి)** బిక్కనూర్ మండల పరిధిలోని జంగంపల్లి మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలికల వసతి గృహంలో బాలికల ఆరోగ్యం కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాజంపేట వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. 80 మంది బాలికలకు వైద్య పరీక్షలు, మందుల పంపిణీడాక్టర్ విజయ మహాలక్ష్మి మాట్లాడుతూ, ఈ శిబిరంలో 80 మంది బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించామని, వారిలో 35 మందికి అవసరమైన మందులు అందజేశామని తెలిపారు. ఆరోగ్యంపై అవగాహన పరీక్షల అనంతరం బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత, ఆహారం, శారీరక ఆరోగ్య పరిరక్షణ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ అంశాలు బాలికల ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది సమగ్ర సహకారం అందించారు. వారు శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. ఆరోగ్య శిబిరాల ప్రాధాన్యతఇలాంటి ఆరోగ్య శిబిరాలు బాలికల ఆరోగ్య రక్షణకు ఉపయుక్తమని, ప్రతి వసతి గృహంలో ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులు సూచించారు. ప్రభుత్వప్రయత్నాలకు ప్రజల స్పందనప్రభుత్వం ఆరోగ్యంపై తీసుకుంటున్న చర్యలను ప్రజలు ప్రశంసించగా, ఇలాంటి శిబిరాలు మరింత విస్తృతంగా ఏర్పాటు చేయాలని వారు అభిప్రాయపడ్డారు.

# బాన్సువాడలో కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

**రాజంపేట (బాన్సువాడ), జనవరి 27 (ప్రజా జ్యోతి)** బాన్సువాడ పట్టణ కేంద్రంలోని తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో, బాన్సువాడ పట్టణ, నసురుల్లాబాద్, మోస్రా మండలాలకు చెందిన 181 లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ మరియు షాదీముబారక్ చెక్కులను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, బీర్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్యామల శ్రీనివాస్, వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా, ఆయా మండలాల తహసిల్దార్‌లు, బాన్సువాడ పట్టణ, బాన్సువాడ గ్రామీణ, నసురుల్లాబాద్, మోస్రా మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. మండలాల వారిగా లబ్ధిదారుల వివరాలు: బాన్సువాడ పట్టణం: 41 మంది లబ్ధిదారులకు రూ. 41,04,756 బాన్సువాడ గ్రామీణ మండలం: 77 మంది లబ్ధిదారులకు రూ. 77,08,932 నసురుల్లాబాద్ మండలం: 32 మంది లబ్ధిదారులకు రూ. 32,03,712 మోస్రా మండలం: 31 మంది లబ్ధిదారులకు రూ. 31,03,596 మొత్తం 181



లబ్ధిదారులకు రూ. 1,81,20,996 పంపిణీ చేయబడింది. ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఆదరణ కలిగింది, దీని ద్వారా సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన అవగాహన మరింత పెరిగింది అన్నారు.

## ప్రజావాణి పెండింగ్ అర్జీల పరిష్కారానికి

# చర్యలు తీసుకోండి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**రాజంపేట (కామారెడ్డి) జనవరి 27 (ప్రజా జ్యోతి)**
కామారెడ్డిలో సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, వివిధ శాఖల్లో పెండింగులో ఉన్న ప్రజావాణి దరఖాస్తులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణి అంశాలపై వివరాలు: ఇప్పటి వరకు 19,501 అర్జీలు అందగా, 18,838 అర్జీలను పరిష్కరించగా, ఇంకా 663 అర్జీలు పెండింగులో ఉన్నాయని తెలిపారు. సోమవారం కొత్తగా 71 అర్జీలు వచ్చాయని వెల్లడించారు. పెండింగులో ఉన్న అర్జీలను త్వరితగతిన పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

**పథకాల అమలుపై దృష్టి:**

కలెక్టర్ అందించిన వివరాల ప్రకారం: 1. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. 2. రేషన్ కార్డుల కోసం వచ్చిన కొత్త దరఖాస్తులను పరిశీలించాలని, ఇళ్లకు సంబంధించిన ఫిర్యాదులను ఫిజికల్ గా పరిశీలించాలని ఆదేశించారు. 3. ఒకే కుటుంబానికి రెండు లేదా మూడు ఇండ్లు మంజూరైనట్లుగా వార్తలు వస్తున్న నేపథ్యంలో, పంచాయతీ కార్యదర్శులు మరలా లబ్ధిదారుల ఇండ్లను పరిశీలించాలని తెలిపారు.

**వ్యతిరేక వార్తలపై చర్యలు:**

దినపత్రికల్లో వస్తున్న వ్యతిరేక వార్తలపై వెంటనే స్పందించి, రీజాయిండర్లు పంపించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారుల భాగస్వామ్యం:ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి. విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్ తదితర అధికారులు పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవం విజయవంతం చేసినందుకు అభినందనలు: 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించినందుకు కలెక్టర్ అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు.



## ఆర్గొండ 10వ తరగతి విద్యార్థులకు సహాయం



**రాజంపేట, జనవరి 27 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలంలోని ఆర్గొండ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు సాయంకాలపు అల్పాహారాన్ని డాక్టర్ రాజశేఖర్, అందజేశారు. ఈ కార్యక్రమం మార్చి 20 వరకు కొనసాగుతుంది. విద్యార్థుల కోసం కొత్తగా 10 బెంచీలను ఏర్పాటు చేయడంలో ఆర్గొండ బోగిని నారాయణ, మరియు మైత్రి బాల్లింగం, సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పూర్ణచందర్, ఏఏపీసీ చైర్‌పర్సన్ జె. పుష్పలత, మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొని, డాక్టర్ రాజశేఖర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## విశ్వహిందూ పరిషత్ సభ్యులు నందీశ్వర్ శర్మగారికి ఘనంగా సత్కారం



**రాజంపేట జనవరి 27 (ప్రజా జ్యోతి)**రాజంపేట మండల కేంద్రంలోని పిట్టల గైనపై గత 25 సంవత్సరాలుగా విశ్వహిందూ పరిషత్ సభ్యులు జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్నారు. ఈ సంప్రదాయానికి 25 సంవత్సరాల క్రితం నందీశ్వర్ శర్మ, శ్రీకారం చుట్టారు. ఈ గొప్ప సేవకు గౌరవంగా, ఆయనను రాజంపేట మండల ఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మానించారు. స్మరణీయ వేడుకలు: ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, వివిధ ప్రముఖులు భారీగా హాజరయ్యారు. వారు నందీశ్వర్ శర్మ గారి 25 ఏళ్ల నిబద్ధత, త్యాగం, మరియు దేశభక్తిని కొనియాడారు. ఈ సంప్రదాయం భవిష్యత్ తరాలకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని సభ్యులు పేర్కొన్నారు. విశేషం:నందీశ్వర్ శర్మ, ప్రారంభించిన ఈ సంప్రదాయం గ్రామంలో దేశభక్తి భావాలను పెంపొందించిందని, ఇది గ్రామస్థులకు మాత్రమే కాకుండా సమాజానికి ఒక గొప్ప స్ఫూర్తిగా ఉందని అందరూ ప్రశంసించారు.

## అరణ్య అర్బన్ పార్క్ పనులను శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**నాగిరెడ్డిపేట్ (ఎల్లారెడ్డి) జనవరి 26(ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డి మండల పరిధిలోని లింగారెడ్డిపేట గ్రామ శివారులో అరణ్య అర్బన్ ఫారెస్ట్ పార్క్‌ను ఆదివారం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ%ౌ%ఆలోచనలకు అనుగుణంగా , పట్టణాలకు దగ్గర్లో ఉండే రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో అరణ్య అర్బన్ లంగ్ స్పేస్‌లుగా అర్బన్ ఫారెస్ట్ పార్క్ లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. వివిధ రకాల జంతువు పెంపొందించడంతో పాటు ప్రజలకు మానసికోల్లాసంతో పాటు ఆహ్లాద కరమైన వాతావరణం అందించేందుకు నలువైపులా వీటిని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఒత్తిడిని అధిగమించేందుకు, యాంత్రిక జీవనం నుంచి కొద్దిసేపు ఆటవిడుపుగా గడిపేందుకు, స్వచ్ఛమైన ప్రాణవాయువును అందించేందుకు అర్బన్ ఫారెస్ట్ పార్క్‌లు దోహదం చేస్తాయని తెలిపారు. సందర్భంగా కామారెడ్డి డి ఎఫ్ నిఖిత,సుమారు 40 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు కామారెడ్డి ఎఫ్ ఓ నికిత తెలిపారు. ఈ అర్బన్ పార్క్‌లో వస్తున్న పరికరాల గురించి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తెలిపారు. కామారెడ్డి జిల్లాలో ఫస్ట్ ఫారెస్ట్ అర్బన్ పార్క్ మందు కావడం చాలా గర్వకారణం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ డీఓ, డిప్యూటీ రేంజ్ అధికారి శ్రీను నాయక్, ఎల్లారెడ్డి డి.ఎస్.పి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పద్మశ్రీకాంత్, సీఐ రవీందర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి, పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఫారెస్ట్ రేంజ్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లారెడ్డి ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిని కేంద్ర తనిఖీ బృందం సందర్శన



**రాజంపేట (ఎల్లారెడ్డి) జనవరి 27 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి కేంద్రంలో సోమవారం తనిఖీ బృందం ప్రతినిధులు, డాక్టర్. థ్యాంగ్ మరియు డాక్టర్ ఫ్రాన్సిస్ జబెర్, గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ట్రస్ట్, తమిళనాడు నుండి ఎల్లారెడ్డి ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్శనలో వారు ఆసుపత్రిలోని పరికరాలు, డెలివరీ, సిబంది, బ్లడ్ స్టోరేజ్ యూనిట్, ల్యాబ్ టెస్టులు మరియు పర్యావరణం గురించి పరిశీలించారు. అసుపత్రి సూపరిడెంట్ డాక్టర్. రవీంద్ర మోహన్ ఈ విషయాలపై తన వివరాలు అందించారు.

## మాదిగల పోరాట ఫలితమే మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు

**రామారెడ్డి జనవరి 27 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లాలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మందకృష్ణ మాదిగ కి పద్మశ్రీ అవార్డు రావడం చాలా సంతోషకరమైన విషయమని తెలియజేస్తూ మందకృష్ణ మాదిగ ఎన్నో పోరాటాల త్యాగ ఫలితమే మాదిగలకే కాకుండా 40 ఏళ్ల ప్రజా జీవితంలో 30 ఏళ్ల సామాజిక ఉద్యమం అంటరాని జాతికి ఆత్మగౌరవ నేర్పిన నేత ఆరోగ్యశ్రీ సృష్టికర్త విశాలాంధ్ర పెన్షన్ ప్రదాత వృద్ధుల వితంతుల దిక్కై తెలంగాణ అమరుల కుటుంబాల భరోసాయి తెల్ల రేషన్ కార్డుల అన్నం ఎత్తుకై ఆడబిడ్డలకు సాంఘిక భద్రతను సాధించిన మందకృష్ణ మాదిగ కి సామాజిక ఉద్యమ వందనాలు తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాజీ మహిళా రాష్ట్ర అధ్యక్షులు పసలడి బాలమణి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బట్ట వెంకట రాములు, పొట్టి గిని శంకర్, ఆర్ భాగయ్య, నడుపుల రామస్వామి, ఎర్ర శివరాజ్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



# అంతర్రాష్ట్ర దొంగల ముఠా నాయకుడి అరెస్టు

## - విలేకరుల సమావేశంలో ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి వెల్లడి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:** వరుస చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠా లోని నాయకుడిని అరెస్టు చేసినట్లు ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి వెల్లడించారు. చోరీకి సంబంధించిన వివరాలు సోమవారం ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. మహారాష్ట్రకు చెందిన కరణ్ సింగ్, కరణ్ సింగ్ బాపూరి, మనోహర్ సింగ్,అజయ్ సింగ్ లు కలిసి ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో వివిధ ప్రాంతాలలో పలు చోట్ల చోరీలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఈ ముఠా చోరీలకు పాల్పడే ముందు ద్విచక్ర వాహనాలను చోరీ చేసి ఆ వాహనాలపై అర్ధరాత్రి వారిని గుర్తుపట్టకుండా మంకీ క్యాప్ లు ధరించి ఇనుపరాడ్ తో షట్టర్ కు ఉన్న తాళాలను కట్టర్ తో తొలగించి షట్టర్ ను పైనకు ఎత్తి ముందుగా ఒక వ్యక్తిని లోపలికి పంపించి చోరీకి పాల్పడుతున్నారని తెలిపారు. ఈ దొంగల ముఠా నగరంలోని పూసల గల్లీతోపాటు హైదరాబాద్ రోడ్ లో గల శ్రీనగర్ కాలనీ లోని మెడికల్ లో చోరీకి పాల్పడ్డారని, అదేవిధంగా చంద్రశేఖర్ కాలనీలోని ఓ మెడికల్ షాపులో , సుభాష్ నగర్ లోని ఒక షాపు వద్ద చోరీకి పాల్పడి సీసీ కెమెరాకు సంబంధించిన డివిఆర్ ని తీసుకొని వెళ్ళిపోయినట్లు ఏసీ పీ వెల్లడించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఒకటో టోన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఇందులో భాగంగా నగరంలోని గంజ్ లో అనుమానస్పదంగా తిరుగుతున్న కరెన్ సింగ్ ని అదుపులోకి తీసుకొని విచారించారు. అదేవిధంగా ఈనెల తొమ్మిదవ తేదీన నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతంలో ఒక ఇంటి ముందు నిలిపిన హెూండా షైన్ ను నకిలీ తాళంతో దొంగిలించారన్నారు. దొంగిలించిన వాహనంతో రైల్వే స్టేషన్ ప్రాంతంలో గల తిలక్ గార్డెన్ కాంప్లెక్స్ లో మెడికల్ షాప్ లో చోరీకి పాల్పడి 85వేల నగదును దొంగిలించారు. అదే రోజు పూసల గల్లీలోని ఒక బట్టల షాపు షట్టర్ తాళాలు తొలగించి రెండు లక్షల 40 వేల రూపాయలు నగదును ఎత్తుకెళ్ళారని తెలిపారు. దీంతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో చోరీలకు పాల్పడ్డారని మరో ముగ్గురి కోసం ప్రత్యేక బలగాలతో గాలింపు చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ 11 దొంగతనం కేసులలో ఆరు లక్షల సొత్తు చోరీకి గురికాగా నిందితుడి వద్ద నుంచి 20వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నామని, పరార్ లో ఉన్న ముగ్గురు నిందితులు దొరికితే మిగతా సొత్తు కూడా దొరికే అవకాశాలు ఉన్నాయని అన్నారు. నిందితుడు నుండి చోరీకి గురైన వాహనంతో పాటు చోరీకి ఉపయోగించిన పరికరాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి పాల్గొన్నారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

# విద్యార్థులకు ప్లేట్ల పంపిణి

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా డొంకేశ్వర్ మండలంలోని తొండాకూర్ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్లేట్ల పంపిణి చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ వరలక్ష్మి స్టీల్ ప్లేట్లను ఉచితంగా పంపిణీ చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం పాఠశాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు



# ఎస్బిఐ కస్టమర్ సర్వీస్ పాయింట్ ఏజెంట్ ఫిర్యాదు

## - కైరం కొండ అంజయ్య





**రామారెడ్డి జనవరి 27 (ప్రజా జ్యోతి)** భిక్కనూర్ ఎస్బిఐ కస్టమర్ సర్వీస్ పాయింట్ కైరం కొండ అంజయ్య. కామారెడ్డి జిల్లా భిక్కనూర్ గ్రామంలో ఎస్బిఐ కస్టమర్ సర్వీస్ పాయింట్ కైరాం కొండ అంజయ్య జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కైరం కొండ అంజయ్య మాట్లాడుతూ బిక్కనూరు గ్రామంలో 18/1/2018 సంవత్సరంలో కస్టమర్ సర్వీస్ పాయింట్ తీసుకోవడం జరిగిందని. రూరల్ అగ్రిమెంట్ 2020 సంవత్సరం వరకు 13 వందల రూపాయలు సామాజిక ఇన్సూరెన్స్ చేయించడం జరిగిందని. దాని యొక్క కమిషన్ కూడా ఇవ్వలేదని2020 సంవత్సరంలో ఫిబ్రవరి నెల కమిషన్ సంవత్సరంలో %=దీూ% కార్యాలయంలో అశోక్ చౌహన్ భిక్కనూరు ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ కలిసి వేరే పాయింటు ఇస్తామని అంటే ఇవ్వద్దని ఆర్జీ పెట్టుకోవడం జరిగిందని. దానిని లెక్కచేయకుండా ఇంకొక కస్టమర్ కు సర్వీస్ పాయింట్ ఇవ్వడం జరిగిందని దీనివలన నాకు ఆర్థికంగా మానసికంగా నష్టం జరుగుతుందని రీజినల్ మేనేజర్ రవీందర్ గారిని ఎన్నిసార్లు మొరపెట్టుకున్న వేరే పాయింట్ వారికి సపోర్ట్ చేస్తున్నారని, నన్ను పట్టించుకోవడంలేదని నేను గట్టిగా అడిగినందుకు నీవు ఏం చేసుకుంటావో చేసుకో ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అంటున్నాడని నేను నష్టపోయిన కమిషన్ తో పాటు పాత కమిషన్ ఇప్పటివరకు ఇవ్వాలని, 2020 సంవత్సరం నుండి 2025 వరకు రూరల్ అగ్రిమెంట్ ఉండగా సెమీ అర్బన్ కమిషన్ ఇస్తున్నారని దీని ద్వారా నేను ప్రతినెల 20 శాతం నష్టపోవడం జరుగుతుందని ఇవన్నీ లెక్కలోకి తీసుకొని నాకు న్యాయం చేయించాలని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ని వేడుకోవడం జరిగిందని, జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి వెంటనే తగిన న్యాయం చేస్తామని అన్నారు.

# ఆవాస పాఠశాల పిల్లలకు మీనాక్షి గిఫ్ట్ షాప్ బహుమతులు అందజేత

**రామారెడ్డి జనవరి 27 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలంలోని ఉప్పల్వాయి ఆవాస ప్రాంత పాఠశాల పిల్లలకు కామారెడ్డి కి చెందిన మీనాక్షి గిఫ్ట్ షాప్ యజమాని వెంకటేశం ఆవాస ప్రాంత పాఠశాల పిల్లలకు బహుమతులను ఇవ్వడం జరిగింది. ఈ బహుమతులు ఎంఈఓ ఆనంద్ రావు ,సి ఆర్ పి మహమూద్, ఆధ్వర్యంలో పిల్లలకు అందించడం జరిగింది. కార్యక్రమంలో ఆవాస ప్రాంత పాఠశాల వి వి సువర్ణ, బట్టి సూపర్వైజర్ పాల్గొన్నారు.



# నేడు ఉపాధి హామీ సామజిక తనిఖీ ప్రజావేదిక

**నాగిరెడ్డిపేట్,జనవరి27(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద 15వ విడత సామాజిక తనిఖీ,ప్రజావేదిక కార్యక్రమాన్నినిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ప్రభాకర్ చారీ తెలిపారు. 2023-2024 ఆర్థిక సంవత్సరంలో నాగిరెడ్డిపేట్ మండల పరిధిలోని 25 గ్రామ పంచాయితీలల్లో గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన పనులు,ప్రగతి నివేదికలు,పనుల్లో పాల్గొన్న కార్మికుల సమస్యలు చెల్లింపులు ఇతర అంశాలపై సామాజిక తనిఖీ,ప్రజావేదికలో చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజావేదికను జయప్రదం చేయాలనీ ఎంపీడీఓ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**నాగిరెడ్డిపేట్,జనవరి27(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ విధాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధాన్ని పునరుద్ధించాలని పీఆర్టీయూ(టిఎస్ ) నాగిరెడ్డిపేట్ శాఖ డిమాండ్ చేసారు. సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ(టిఎస్) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏకీకృత పెన్షన్ స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన సందర్భంగా అమలులోకి తేవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ(తెలంగాణ) నాగిరెడ్డిపేట్ శాఖ అధ్యక్షుడు వాసుదేవరావు,ప్రధాన కార్యదర్శి సుకుమార్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

